# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023

SIDDIPET

పేజీలు : 12
PAGES




# నేడు దుబ్బాకకు గులాబీ అధినేత

## దుబ్బాకలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

- సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- భారీ జన సమీకరణకు సన్నాహాలు
- గులాబీమయంగా మారిన దుబ్బాక

గులాబీ దళపతి, బీఆర్ఎస్ అధినేత ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదివారం జిల్లాకు రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాకలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారు. దుబ్బాకలోని దుంపలపల్లి రోడ్డు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలోని మైదానంలో సభాస్థలిని ఏర్పాటు చేశారు. సభకు సంబంధించి గులాబీ నేతలు భారీ ఏర్పాట్లు చేయగా.. శనివారం స్థానిక నాయకులతో కలిసి దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. దుబ్బాక నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి ప్రజలు పెద్దఎత్తున సభకు హాజరు కానున్నారు. దుబ్బాక పట్టణం గులాబీమయంకాగా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో జోష్ కనిపిస్తున్నది.

– దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 25

11



శనివారం దుబ్బాకలో సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

# రిస్క్ వద్దు..

{ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునుగుడే.. }

# కారుకే గుద్దు

అండగా ఉంటాం...అభివృద్ధి చేస్తాం



మద్దూరు రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు



- నాడు 400 ఫీట్లు ... నేడు 40 ఫీట్లలో నీళ్లు
- మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్న చెరువులు, కుంటలు
- 'పల్లన్న' గెలవాలే.. పల్లెల్లో ప్రగతి పరుగులు పెట్టాలే
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- మద్దూరు రోడ్‌షోకు అపూర్వ స్పందన
- పెద్దఎత్తున హాజరైన ప్రజలు

10

మార్పు రావాలని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మితే నట్టేట మునుగుడు ఖాయమని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో శనివారం జరిగిన రోడ్‌షోకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అప్పుడే పుట్టిన బిడ్డను తల్లి ఏ విధంగా భద్రంగా చూసుకుంటుందో సీఎం కేసీఆర్ చేతుల్లో తెలంగాణ ఉంటేనే అన్ని విధాలుగా క్షేమంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముద్దని, కాంగ్రెస్ వద్దన్నారు. రిస్క్ వద్దని కారు గుర్తుకే ఓటు గుద్దాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పల్లన్న గెలవాలే మద్దూరు, చేర్యాల, కొమురవెల్లి, ధూళిమిట్ట మండలాల్లోని పల్లెల్లో ప్రగతి పరుగులు పెట్టాలన్నారు. ఒకప్పుడు 400 ఫీట్లు బోరు వేస్తే నీటి చుక్క రాకపోయేదని, నేడు 40 ఫీట్లలోపే నీళ్లు వస్తున్నాయన్నారు. మండుటెండుల్లో చెరువులు, కుంటలు మత్తడి దుంకుతున్నాయని తెలిపారు. అన్నివర్గాలకు ఇంటి స్థలాలు ఇస్తామని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

– చేర్యాల/మద్దూరు(ధూళిమిట్ట)నవంబర్ 25

మద్దూరులో మంత్రి తన్నీరు హరీశ్‌రావు రోడ్‌షోకు హాజరైన అశేష జనం



## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

### హుస్నాబాద్‌కు రెండుసార్లు జాతీయ అవార్డులు

- పట్టణంగా ఎదగడం సంతోషంగా ఉంది..
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- మరోసారి ఆశీర్వదిస్తే హుస్నాబాద్‌ను నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతా
- బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్
- పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం, రోడ్‌షో



హుస్నాబాద్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

12

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా

- సిద్దిపేట ప్రజలు మా కుటుంబ సభ్యులు
- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణకు విశ్వఖ్యాతి
- అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ గెలవాలి
- హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- సిద్దిపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత

12



సిద్దిపేట పట్టణంలోని నాసర్‌పురాలో కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత